01ATP31FF_01ATP31FF.qxd 31-10-2022 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 01 నవంబర్ 2022 పేజీలు : 04

పెయ్యదూడల ఉత్పత్తి పథకాన్ని రైతులు వినియోగించుకోవాలి

- పెయ్యదూడల ఉత్పత్తి ద్వారా పాల దిగుబడి పెంపొందించవచ్చు - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా పెయ్యదూడల ఉత్పత్తి పథకాన్ని రైతులందరూ ఉపయోగించుకుని పాల ఉత్పత్తి ద్వారా అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో అనంతపురం పెయ్యదూడల ఉత్పత్తి పథకానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్, జెసి, అసిస్టెంట్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోపాడి ఉత్పత్తిలో భాగంగా లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించడం ద్వారా రైతులకు కావాల్సిన మేలైన పెయ్యదూడలను 95 శాతం కచ్చితత్వంతో పుట్టడంతోపాటు పాల దిగుబడి, రైతుల ఆదాయం గణనీయంగా పెంపొందించుకోవచ్చు అన్నారు. తక్కువ సమయంలోఎక్కువ మేలు జాతి పెయ్యదూడలను పుట్టించడం ద్వారా గ్రామాలలో మేలు జాతి పశు సంపదను త్వరితగతిన అభివృద్ధి చెందడంతోపాటు లింగ నిర్ధారిత వీర్యం యొక్క సాంకేతికతను రైతుల దగ్గరకు చేర్చడం, సబ్సిడి ద్వారా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఔత్సాహిక పశుపోషకులు కలిగిన గ్రామాలను ఎంపిక చేసుకుని ఆ గ్రామాలలో 35 నుంచి 40 దాకా పశువులను గుర్తించి రైతులతో ఒప్పందం చకేసుకుని నిర్ధారిత వీర్యంతో సగటున 25 ఆడ దూడలు పుట్టే అవకాశం ఉంటుందని, అలా పుట్టిన దూడలు మూడు నుంచి నాలుగు సంవత్సరాల తర్వాత పెద్దవై చూలు కట్టి ఆ గ్రామాలలో రోజుకు కనీసం 200 నుంచి 250 లీటర్ల పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, అన్‌సెట్ సీఈఓ కేశవనాయుడు, పశుసంవర్ధక శాఖ జెడి డా.రత్నకుమార్ పాల్గొన్నారు.

నవంబర్ 4న ఎస్కేయూలో మెగా జాబ్ మేళా

జాబ్ మేళా పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం, విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

- 4వేల మందికి ఉద్యోగ కల్పన
- 30 సంస్థలు రాక
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెల్లడి

అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో అనంతపురంలోని ఎస్కే యూనివర్సిటీలో నవంబర్ 4వ తేదిన మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు వైసీపీ నేత రాప్తాడు శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెల్లడించారు. నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ మెగా జాబ్ మేళాలో 4వేలమందికిఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని దాదాపు 30 సంస్థలు ఇక్కడికి వచ్చి నిరుద్యోగులతో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. సోమవారం స్థానిక రహదారులు, భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకులకు అనంతపురం పట్టణం శివారు ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ తదతర సంస్థలు ఈ జాబ్‌మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయన్నారు. ఎస్కేయూనివర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులు, జెఎన్‌టియు అనుబంధ కళాశాలల విద్యార్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొన వచ్చన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి వాలెంటీర్ల ద్వారా పేర్లు రిజిస్ట్రార్ చేసుకున్న వారు కూడా ఉన్నారన్నారు. ఎస్కేయూలో నవంబర్ 4వ తేదిన ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళా కార్యక్రమం ప్రారంబం అవుతుందన్నారు. ఇంటర్మీడియెట్ నుంచి ఇంజినీరింగ్, ఇతర ఉన్నత చదువులవరకు చదువును బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. చదువును బట్టి ఎస్కే యూనివర్సిటీలో వివిధ కంపెనీలకు ప్రత్యేకంగా గదులు ఏర్పాటు చేసి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. అభ్యర్థులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకుని ఆయా కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరు కావల్సి ఉంటుందన్నారు. ఎస్కే యూనివర్సిటీ యాజమాన్యం ఇందుకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. దాదాపు 3,650 ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా వివిధ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయన్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, మార్కెటింగ్, బిజినెస్, సేల్స్, ఫార్మసీ, నర్సులు, సెక్యురిటీ తదితర విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలన్నారు. తమ శక్తి సామర్థ్యాలను నిరుపించుకునేందుకు వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకునేందుకు ఈ జాబ్ మేళా ఎంతో తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాలు నిరంతరంగా కొనాసగిస్తున్నారని, అందులో భాగంగా ఎస్కేయూలో జరిగే జాబ్ మేళాలను నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కియా పరిశ్రమ విస్తరణ చర్యలు ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో త్వరలో గార్మెంట్ పరిశ్రమలు రానున్నాయని, ఐటి కంపెనీలు రానున్నాయని డిసెంబర్ 26న తోపుదుర్తి మహిళా డెయిరీని ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెల్లడించారు. విలేకర్ల సమావేశంలో రాప్తాడు మార్కెట్‌యార్డు చైర్మన్ గోపాల్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్‌నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌వి వీకెండ్ పాలిటిక్స్

- టిడిపి, జనసేనలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు
- జనవాణి పేరుతో తన వాణి వినిపిస్తున్న పవన్
- ప్రభుత్వం, సీఎం జగన్‌పై అక్కసు వెల్లగక్కడమే ఆయన పని
- జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కుట్రలు
- 2024 తర్వాత టీడీపీ, జనసేన కనుమరుగు కావడం ఖాయం
- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, అక్టోబర్ 31 ప్రభాతవార్త

జనసేన అధినేతపవన్‌కళ్యాణ్ వీకెండ్ పాలిటిక్స్ చేస్తున్నారని అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ప్రజల సమస్యలు వినడానికి అంటూ ఆయన నిర్వహిస్తున్న జనవాణిలో కేవలం తన వాణి మాత్రమే వినిపిస్తూ.. ప్రభుత్వంపై, సీఎం జగన్‌పై విమర్శలు చేయడమే నపిగా పెట్టుకున్నారని తెలిపారు. సోమవారం నగరంలోని 17వ డివిజన్‌లో కార్పోరేట్ నాగవినుతతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఓ వైపు సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరిస్తూనే మరోవైపు స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ నాయకత్వంలో ఎన్నడూ, ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. కులం, మతం, వర్గం, రాజకీయ పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. గడిచిన మూడేళ్లలో ఏకంగా లక్షా 72 వేల కోట్లను నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకే జమా చేసినట్లు తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని అన్నారు. అర్హత ఉండి ఇంకా ఎవరికైనా పథకాలు అందడం లేదా..? స్థానికంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా..? అని తెలుసుకునేందుకే గడపగడపకు మన ప్రభుత్వం చేపడుతున్నామన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి సచివాలయానికి 20లక్షలు చొప్పున కేటాయించారని, నియోజకవర్గంలో రూ.17 కోట్లతోపాటు జనరల్ ఫండ్స్‌ను వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. సీఎం జగన్‌కు వస్తున్న జనాధరణ చూసి ఓర్వలేక అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏమిచేయని చంద్రబాబు ఇప్పుడు కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివలయ సిబ్బంది, వాలెంటీర్లు పాల్గొన్నారు.

మదరసాలో విద్యార్థులపై వార్డెన్ పైశాచికత్వం..!

వార్డెన్ పైశాచికత్వానికి తీవ్రంగా గాయపడిన మదరసాలోని విద్యార్థులు

తమను ఈ రాడ్లతో నిత్యం కొడతాడని చూపుతున్న విద్యార్థులు

విరిగిన చేయి చూపుతున్న విద్యార్థి, వీపులపై రక్తగాయాలు, వాతలు చూపుతున్న బాధిత విద్యార్థులు

వార్డెన్ మహబూబ్ బాషా

-రాడ్లు, కట్టెలతో విచక్షణరహితంగా కొట్టి, ఇస్త్రీపెట్టెతో వాతలు పెడుతున్న ఉన్మాది
-అర్ధరాత్రి తప్పించుకొని పెట్రోల్ బంకు కార్మికులకు సమాచారమిచ్చిన బాధిత విద్యార్థులు
- వార్డెన్ మహబూబ్ బాషాను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఉరవకొండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త

తల్లి, తండ్రి, గురువు, దైవం అన్నీతానై విద్యార్థులను కన్నబిడ్డలకంటే ఎక్కువగా ప్రేమించి విద్యాబుద్ధులు నేర్పి వారి భవిశత్తుకు బంగారు బాట వేయాల్సిన బాధ్యత కల్గిన వార్డెన్ వారిని చిత్రహింసలకు గురి చేసి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడు. ఉరవకొండ పట్టణంలోని బళ్లారి బైపాస్ 42 నంబర్ జాతీయ రహదారికి ఆనుకొనివున్న అరబి, ఉర్దు, తెలుగు, ఇంగ్లీష్ నేర్పించే ముస్లీం పిల్లల మదరసాలోని పేద, అనాధ పిల్లలను వార్డెన్ మహబూబ్‌బాషా నిత్యం చిత్రహింసలకు గురి చేస్తున్నాడు. మదరసాలో 18 మంది విద్యార్థులు ఉంటుండగా అకారణంగా వారిని నిత్యం రాడ్లు, కట్టెలతో విచక్షణరహితంగా కొట్టి, ఇస్త్రీ పెట్టెతో వాతలుపెట్టి ఉన్నాదిలా వ్యహరిస్తున్న విషయం బాధిత విద్యార్థుల ద్వారా ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే...

గత కొంత కాలంగా నిత్యం చిత్రహింసలకు గురవుతూ వస్తున్న మదరసాలోని విద్యార్థులు విషయాన్ని ఎలాగైనా బయటపెట్టాలని అందరూ కూడగట్టుకొని ఆలోచించి ఆదివారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తరువాత బయటకువచ్చి మదరసాకు ఎదురుగావున్న కేకే ఫిల్లింగ్ స్టేషన్‌లో పనిచేసి కార్మికులకు తాము పడుతున్న బాధలను వివరించి పోలీసులకు సమాచారం అందించాలని గాయాలు చూపిస్తూ వేడుకున్నారు. దీంతో కార్మికులు విషయాన్ని ఉరవకొండ పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో అప్‌గ్రేడ్ స్టేషన్ ఎస్ఐ టి.పి.వెంకటస్వామి వెంటనే స్పందించిన సిబ్బందితో కలిసి మదరసాకు చేరుకోగా విద్యార్థులు గాయాలు చూపించి తమ గోడు వెల్లబోసుకున్నారు. ఆ సమయంలో మదరసాలో వార్డెన్ లేకపోవడంతో అతని కోసం గాలింపు మోదలు పెట్టారు. ఈక్రమంలో ఉదయం తిరిగి మదరసాను సందర్శించిన పోలీసులు వార్డెన్ మహబూబ్‌బాషాను అక్కడ అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కాగా వార్డెన్ పైశాచికత్వం గూర్చి బాధిత విద్యార్థులు మాట్లాడుతూ కొన్ని నెలలుగా వార్డెన్ తమపై అకారణంగా రాడ్లు, కట్టెలతో దాడిచేసి విచక్షణరహితంగా కొట్టి ఇస్త్రీ పెట్టేతో వాతలు పెడుతున్నాడని మా బాధలు ఎవరైనా చెప్పుకుందామనుకుంటే ఫోన్లు చేయడానికి వీలు లేకుండా చేశాడని వాపోయారు. అంతే కాకుండా తమవద్దనున్న డబ్బులను సైతం లాక్కొని విషయం ఎవరికైనా చెబితే చావబాదుతానని హెచ్చరించేవాడని గాయాలను చూపుతూ బోరున విలపించారు. తమ గోడును ఎవరికైనా చెప్పుకుందామనుకుంటే మదరసాకు ఏ అధికారి కూడా రావడంలేదని దీంతో వార్డెన్ లేని సమయంలో అందరూ కూడగట్టుకొని బయటకు వచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలోని మదరసాలో ఇంత దారుణం జరుగుతున్నా విషయం బయటకు రాకుండా అతనికి వత్తాసు పలికే మదరసాకు చెందిన కొందరు జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా విషయం బయటపడిన తరువాత కూడా కొందరు వార్డెన్‌కే అండగా ఉంటూ విచారణకు ఎవరైనా వస్తే ఏమీ జరుగలేదని చెప్పండని బెదిరింపులకు గురి చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. కాగా మదరసాలను సందర్శించి వారి బాగోగులు తెలుసుకొని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదికలు పంపాల్సిన బాధ్యత కల్గిన విద్యాశాఖ అధికారులు ఇంత జరుగుతుంటే ఏం చేస్తున్నారన్న ప్రశ్న తలెత్తుతోంది. కాగా మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప ఇచ్చిన పిర్యాదు మేరకు వార్డెన్ మహబూబ్‌బాషాపై సెక్షన్ 324, 75 ఆఫ్ చిల్డ్రన్ ప్రొటెక్షన్ యాక్ట్‌ల కింద కేసు నమోదు చేసినట్లు అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి తెలిపారు.

స్పందన అర్జీలలో జాప్యం తగదు

-ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు త్వరితగతిన పూర్తి చేయండి: కలెక్టర్ బసంత్‌కుమార్

స్పందన అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బంసత్‌కుమార్ దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా అక్టోబర్ 31, ప్రభాతవార్త ప్రతినిధి:

స్పందన అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యం జరగరాదని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. సోమవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై విచ్చేసిన ప్రజల నుండి 244 అర్జీలను కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, ఆర్‌డిఓ బాగ్యరేఖ వివిధ శాఖల అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, గ్రీవెన్స్ అర్జీలు రీ ఓపెన్ క్యాటరిగిలో రాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు త్వరితగతిన పూర్తి చేయండి

జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన రైతుభరోసా కేంద్రాలు, సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్ తదితర వాటిని రానున్న నవంబర్ మాసానికి పూర్తి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై తహశీల్దార్లు కౌంటర్ ఫైల్ వేయాలని, నిర్లక్ష్యం వహించే తహశీల్దార్‌లపై సిసిఎల్ రూల్స్ క్రింద క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు 82 లక్షల పనిదినాలు కల్పించి వారి జీవన ప్రమాణాలను పెంపొందించాలని ఆదేశించగా ఇప్పటి వరకు 59.21 లక్షల పనిదినాలను కల్పించామని, మిగిలిన22.70 లక్షల పనిదినాలను నవంబర్ 30వ తేదిలోగా కల్పించాలని ఎంపిడిఓలను ఆదేశించారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

పేదల సొంతింటి కల నెరవేర్చినప్పుడు వారి కళ్ళలో ఆనందం మనం చూపించిన ప్రేమ ఎంతో సంతృప్తి నిస్తాయని, ఇటువంటి బృహత్తర కార్యక్రమాలలో అలసత్వం వహించకుండా గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనేక మున్సిపాలిటీల్లో బిలో బేస్మేంట్ లెవల్‌లో ఉన్న వాటిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, బేస్మేంట్ స్థాయిలో ఉన్న వాటిని రూఫ్ లెవల్‌కు, రూఫ్‌లెవన్‌లో ఉన్న వాటిని ఫినిషింగ్ స్థాయికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్దేశించిన లక్ష్యాలను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

అనంతపురంలో ఎమ్మెల్సీ అభ్యర్థి అనిల్ వెంకట ప్రసాద్‌రెడ్డి కార్యాలయం ప్రారంభం

ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం, హాజరైన ఉపాధ్యాయ సంఘాల నాయకులు

అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

పశ్చిమ రాయలసీమ శాసనమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అనిల్ వెంకట ప్రసాద్‌రెడ్డి సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలో కమలానగర్‌లో ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. నగరంలోని కమలానగర్‌లో జెకె మార్కెటింగ్ షాపు పై అంతస్తులో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి అనిల్ వెంకట ప్రసాద్‌రెడ్డి సతీమణి అర్చన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ రాయలసీమ శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికల కమిటీ కన్వీనర్ కె.కులశేఖర్‌రెడ్డి, ఎపిటిఎఫ్ నాయకులు వెంకట రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, పివి.ప్రసాద్, జి.రవీంద్ర, శ్రీనివాసరెడ్డి, ఆర్‌యుపిపి నాయకులు తులసిరెడ్డి, ఎరిస్వామి, అనుమేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అబ్యర్థి అనిల్ వెంకట ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల సాధనకోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయ శాసనమండలి సభ్యునిగాఎన్నికయ్యేందుకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని ఆయన అభ్యర్థించారు.

కొత్తూరు జుంజప్ప స్వామిని దర్శించుకున్న బెస్తరపల్లి జికె కృష్ణమూర్తి

-ఆలయం వద్ద జికె కృష్ణమూర్తికి స్వాగతం పలికిన సర్పంచు రాయపాటి బాబు చౌదరి

కళ్యాణదుర్గం, అక్టోబర్ 31 ప్రభాతవార్త

స్వామిని దర్శించుకుని వస్తున్న జికె.కృష్ణమూర్తి

కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామంలో ప్రతియేటా కార్తిక మాసంలో నిర్వహించే జుంజప్ప జాతర సోమవారం వైభవంగా జరిగింది. ముందుగా గ్రామస్తులు గ్రామ పంచాయితీ వైసీపీ సర్పంచు రాయపాటి బాబు చౌదరి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి వద్దకు గ్రామస్తుతో కలిసి ఊరేగింపుగా వెళ్లి స్వామివారిని పారిశ్రామిక వేత్త బెస్తరపల్లి జికె కృష్ణమూర్తి దర్శించుకున్నాన్రు. స్వామి వారిని దర్శించుకుని ఆలయం సంప్రదాయ బద్దంగా ఆయనను సర్పంచు రాయపాటి బాబు చౌదరి సత్కరించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా స్వామి వారి కృప ప్రజలకు అందేలా స్వామి వారిని కాపాడాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జయం పురుషోత్తం, ఎగువపల్లి రమణ,రమేష్, పాత లింగలు స్వామి వారిని దర్శించుకున్నారు. వీరి వెంట గ్రామస్తులు ఉన్నారు.

చార్జీలు ఫుల్.. సౌకర్యాలు నిల్ 4

02ATP27_02ATP27.qxd 31-10-2022 PM 10:39 Page 1

ఉక్కు మనిషి ప్రజల మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

డి.హిరేహాళ్ అక్టోబరు 31 ప్రభాతవార్త : దేశ ప్రజల సంక్షేమం ధ్యేంగా పనిచేసిన ఉక్కుమని సర్దార్ వల్లభా య్ పటేల్ అని ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి తెలిపారు. సోమవారం డి.హిరేహాళ్ మండలం హోసగుడ్డం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయరాలు అధ్యక్షతన సర్దార్ వల్లభబాయ్ పటేల్ 148వ జయంతి జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించి భారతదేశం ఉక్కుమనిషి పేరు గాంచిన పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాక స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దాదాపు 600ల స్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి కృషి చేశారని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో 2014 నుండి ప్రతి ఏటా అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకోవడం జరుగుతోందని పటేల్ దేశప్రజల సంక్షేమం కోసం శ్రమించడం జరిగిందని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నెహ్రూ మంత్రి మండలిలో హోంశాఖ మంత్రిగా, మొదటి ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక దేశ సమస్యలను తనదైన సైలిలో పరిష్కరించారని ఆయన మరణానంతరం 1991లో ఆయనకు భారత రత్న బిరుదు ఇచ్చారని ఆయన సేవలు కొనియాడారు. ఉపాధ్యా బృందం, విద్యార్థులు జాతీయ ఐకత్యా ప్రతిజ్ఞచేశారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, ఐకత ఆటల పోటీలు, నిర్వహించి విజయం సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన కంప్యూటర్ ఆపరేటర్, దివ్యాంగుల మండల అధ్యక్షులు వి.రాజు బహుమతిగా పెన్నులు, మిఠాయిలు పంచారు. ఇందులో ఉపాధ్యాయ బృందం అశ్వర్థప్ప, రామకృష్ణయ్య, పార్వతి, గీత, విద్యా కమిటీ అధ్యక్షులు ఉమేష్, సహాయకుల కె.మంజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

సచివాల అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ అక్టోబరు 31 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల పరిధిలో ప్రతిష్టాటత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తు సకాలంలో పనులు పూర్తి చేయాలని ఎంపీడీఓ భాస్కర్‌బాబు కార్యదర్శులను ఆదేశించారు. ఆయన సోమవారం వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బోజరాజునాయక్ లతో కలసి సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గొడిసెలపల్లి, కల్యం, మురడి, నాగలాపురం, సోమలాపురం, కాదలూరు, మడేనహళ్ళి, ఓబుళాపురం, మలపనగుడి, డి.హిరేహాళ్ గ్రామ పంచాయతీల పరిధిలోని సచివాలయాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని పాఠశాలల్లో రెండవ విడతలో చేపట్టనున్న నాడు-నేడు, సచివాలయాల పరిధిలో చేపడుతున్న రైతు భరోసా, కేంద్రం వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, రోడ్లు, తాగునీటి వసతిలాంటి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అనిత, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, పాఠశాల కమిటీ సభ్యులు తొండ వెంకటేశులు, సర్పంచులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, గంగన్న, పరమేశ్వర్, వైకాపా నాయకులు రాళ్ళ తిమ్మారెడ్డి, సురేష్, హనుమంతరెడ్డి, మంజు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంకై సమ్మె

తహశిల్దారుకు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

డి.హిరేహాళ్ అక్టోబరు 31 ప్రభాతవార్త : సత్యసాయి వాటర్ సప్లై కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు ఎన్.లోకేష్ తెలిపారు. సోమవారం ఆయన సత్యసాయి వాటర్ సప్లై కార్మికులతో కలసి డి.హిరేహాళ్ మండల రెవెన్యూ అధికారి సుబ్రమణ్యప్రసాద్‌కు వినతి పత్రం ఇచ్చారు. గత శుక్రవారం నుండి తాగునీటి సప్లై మోటార్లు ఆఫ్‌చేసి వారి న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టారని తహశిల్దార్‌కు విన్నవించారు. సత్యసాయి వాటర్ సప్లై పథకంలో 572 మంది కార్మికులు గత 23 సంవత్సరాలుగా కార్మికులుగా పనిచేస్తున్నారని రాత్రి, పలగులు తేడాలేకుండ వ్యయ ప్రయాశాలకు ఓర్చి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్మికులకు ఎల్‌అండ్‌టీ కంపెనీవారు ఇవ్వాల్సిన గ్రాట్యుటీ ఇవ్వాలి, బోర్డు గుర్తింపు కార్డులు మంజూరుచేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి, ఈ.ఎస్.ఐ, పీఎఫ్‌లో జరుగుతున్న వ్యత్యాసాలు సరిచేయాలన్నారు. నాలుగు నెలల బాకాయి వేతనాలు చెల్లించి కనీసవేతనం రూ.26000 అములు చేయాలి, 2021 నంచి బోర్డ్ వారు ఇవ్వాల్సిన సొమ్ము బోనస్‌గా ఇవ్వాల్లాన్నారు. విరమణ పొందిన, మరణించిన, రాజీనామా చేసిన కార్మికుల కుటుంబాలకు గ్రాట్యుటీ వెంటనే ఇవ్వాలని కార్మికులు పిఏబీయార్ డ్యాం దగ్గర సమ్మె చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇందులో శ్రీనివాసులు, గోపినాయక్, కార్తిక్ పాల్గొన్నారు.

అమరావతినే రాజధాని కొనసాగించాలి

తహశీల్దార్‌కు వినతి పత్రం అందించిన టిడిపి నాయకులు

తశీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

రాయదుర్గంటౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త : అమరావతినే రాజధాని కొనసాగించి, అభివృద్ధి చేయాలని రాయదుర్గం తహశీల్దార్‌కు సోమవారం రాయదుర్గం పట్టణ టిడిపి అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇనయాత్, జిల్లా వాణిజ్య సెల కమిటీ అధ్యక్షుడు గాజుల వెంకటేసులు జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్‌బాషా, మాజీ మునిసిపల్ చైరపర్సన్ ముదగల్లు జ్యోతి నియోజకవర్గ మహిళా కమిటీ అధ్యక్షురాలు బండి భారతి, జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి పోరాళ్ల సురేంద్ర, జిల్లా బిసి సెల్ కార్యదర్శులు ధనర్జున, భజంత్రీ కృష్ణ, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఉస్మాన్, మాజీ కౌన్సిలర్లు నాయకులు తిప్పేస్వామి, నాయకులు మారెప్ప, వై వెంకటేసులు, నాయకులు బీగాల వేణు, కెడిమి తిప్పేస్వామి, నాగరాజు నాయక్, పై తోట రామాంజి, ఆటో మల్లేష్, ఘోర ఖలందార్, తమ్మన్న, ఖౌదీ వెంకటేసులు, రావుత్‌రాజశేఖర్, కురుబ ఎల్లప్ప దాసరి సత్తి, ఇబ్రహీం భరత్ పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సర్దార్ వల్లబాయ్ పటేల్‌కు ఘన నివాళులు

రాయదుర్గం టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త : భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీవర్ధంతి, స్వాతంత్ర్యసమరయోదులు గొప్ప దేశభక్తి నాయకుడు సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రాయదుర్గం పట్టణంలోని గ్రంథాలయంలో సోమవారం ఇరువురికి ఘన నివాళుర్పించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి వారు చేసిన సేవలు కొనియాడారు. అనంతరం కాసు ఆదిలక్ష్మీ ప్రథమ వ్రేణి గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ ఇందిరా గాంధీ ప్రపంచంలోనే శక్తి వంతమైన నాయకురాలిగా గుర్తింపు పొందిన మహిళా నేత అని దశ:ఆబ్దాలు పాటటు భారత దేశ రాజకీయాల్లో తిరుగులేనిని నేతగా చక్రం తిప్పిన రాజకీయ వేత్త ఆమె ఒక ప్రధాని కూతురుగా స్వయంగా ప్రధానిగా మరో ప్రధాని తల్లిగా ఆ విధంగా ఈ దేశాన్ని ప్రతి భావితం చేసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు సామాన్య భారతీయులందరికి అమ్మగా ఆదరించబడినది తన తరుపున అభ్యర్థిగా ఎవరిని నిలబెట్టిన ప్రజల చేత గెలపించే విశ్వాసం పొందిన నాయకురాలు నాలు మార్లు ప్రధాని మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించి మహిళా రాజకీయంగా ప్రజల్లో విశ్వాసం కూడగగట్టుకున్న సామర్థ్యం కలిగిన మహానేతగా ఎదిగారన్నారు. భారతదేశపు ఉక్కు మనిషిగా పేరు గాయించిన సర్దార్ వల్లబాయ్ పటేల్ ఇతను ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగా నే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశంలో వీలినం చేసిన ఘనత ఇతనికే దక్కుతుందన్నారు. స్వాతంత్రానంతరం జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలో కేంద్ర మంత్రి మండలిలో హోంశాఖ మంత్రి ఉప ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు గేమ్యానాయక్, బద్రినాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం – టీడీపీ సీనియర్ నాయకులు

నిరసన తెలియజేస్తున్న టీడీపీ నాయకులు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 31 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను వెంటాడం చేస్తోందని టీడీపీ యువ నేత మారుతిచౌదరి, టీడీపీ సీనియర్ నాయకులు రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్‌చౌదరి, ఉపాధ్యక్షులు వైపి రమేష్‌లు విమర్శించారు. సోమవారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సీఎం జగన్ జాబ్‌క్యాలెండర్ విడుదల చేయాలని, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నిరుద్యోగులు నిరసన తెలపడంతో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ విషయంలో తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలీసులు స్టేషన్ వెళ్లి టిఎన్ఎస్ఎఫ్ నాయకులను సంఘీభావం తెలియజేశారు. పోలీసులు సొంత పూచీకత్తుపై టిఎన్ఎస్ఎఫ్ నాయకులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, సీనియర్ నాయకుడు మోరేపల్లి మల్లికార్జున, ఉన్నం మారుతిచౌదరి, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వైపి రమేష్, పాపంపల్లి రామాంజినేయులు, ఆర్‌జి శివశంకర్, వైస్ ఎంపిపి గోళ్ల వెంకటేషులు,పట్టణ ప్రధాన కార్యదర్శి సత్తి, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మోరేపల్లి రాము, సర్పంచు లాల్ కృష్ణ, బసంపల్లి హనుమంతరెడ్డి, గొర్ల గోవిందరాజులు, ఉటంకి రామాంజినేయులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన కీర్తిని ప్రశంశించిన యస్ఐ పరశురాముడు

విధ్యార్థినికి బహుమతి అందిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం అక్టోబర్ 31 ప్రభాతవార్త, : పోలీసుల అమరవీరులు దినోత్సవం పురష్కరించుకొని జిల్లా యస్పి పక్కీరప్ప వ్యాసరచన పోటీలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన బ్రహ్మసముద్రం అంబెద్కర్ గురుకుల కళాశాలలో ద్వితియ సంవత్సరం చదువుతున్న మీనుగ కీర్తిశ్రీ ద్వితియస్థానంలో నిలిచిన విధ్యార్థిని సోమవారం యస్ఐ పరశురాముడు,ప్రిన్సిపాల్ సత్యావతమ్మ విధ్యార్తునులముందు ద్వితియ స్థానంలో నిలిచిన కీర్తికి ప్రశంశాపత్రం తోపాటు 3000 రుపాయల నగదును అందించిన అనంతరం యస్ఐ మాట్లాడుతూ జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో ద్వితియస్థానం పొందడం పంతోషకరం అన్నారు ప్రతిఒక్కరూ సామాజిక భాద్యతలలో భాగంగా ప్రతిఒక్క విధ్యార్తినులు అవగాహన కలిగివుండాలని ప్రతిఒక్కరూ ఉన్నతచదువుతోపాటు క్రీడారంగం,మానసిక ఉల్లాసంకోసం యోగా,జాగింగ్‌వంటి కార్యక్రమాల్లో పాల్గోనాలని అన్నారు.అనంతరం గత సంవత్సరంలో మెదటి సంవత్సరంలో 94,92 శాతం మార్కులతో పాసైన విధ్యార్తినులు ముగ్గురికి డిక్సనరీలు,స్టడీ మెటీరియల్‌ను యస్ఐ అందించారు.సర్దార్ వల్లాబాస్ పటేల్ జయంతి సందర్భంగా హైస్కూల్ విధ్యార్థులతో కలిసి 1కేరన్ కార్యక్రమంలో పాల్గోని విధ్యార్థులతో కలిసి రన్నింగ్ చేశారు.మానసిక ఉల్లాసంకోసం ప్రతిఒక్కరూ రన్నింగ్ ప్రతిరోజు చేయాలని విధ్యార్థులకు సూచించారు

పిచ్చికుక్క దాడిలో ఇరువురికి గాయాలు -12 పశువులకు గాయాలు


గాయపడిన రవీంద్ర


గాయపడిన ఆవు

లేపాక్షి, అక్టోబర్ 31 ప్రభాతవార్త : మండలంలోని కుర్లపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున ఓ పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. పిచ్చికుక్క దాడిలో దాదాపు 12 పశులు, మేకలు, గొర్రెలతో పాటు ఇరువురు తీవ్ర గాయాలకు గురై చికిత్స పొందుతున్నారు. వివరాలు ఇలా వున్నాయి, సోమవారం తెల్లవారుజామున ఓ పిచ్చికుక్క రహదారికి పక్కనే కట్టివేసిన ఆవులపై దాడి చేసింది. అదేవిధంగా సమీపంలో ఇంటి ముందున్న గొర్రెలు, మేకలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అదే సమయంలో ఆ పక్కనే వస్తున్న రవీంద్రపై దాడి చేసి గొంతు, చేతిపై తీవ్రంగా గాయపరిచి అతను కేకలు వేసే సమయానికి పారిపోయింది. అదేవిధంగా హరి అనే వ్యక్తిపై దాడి చేసి కాలిని గాయపరిచింది. ప్రస్తుతం రవీంద్ర హిందూపుర ం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా హరి లేపాక్షి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పశువులు, మేకలను చికిత్స నిమిత్తం లేపాక్షి పశువుల ఆసుపత్రికి తరలించారు. పిచ్చి కుక్క గ్రామ పరిసరాల్లో తిరుగుతుందన్న సమాచారంతో భయాందోళనలకు గురవుతున్నారు.

టీడీపీ బలపర్చిన పట్టభద్రుల పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థిని ఆశీర్వదించండి

- ప్రైవేట్ పాఠశాల విద్యా సంస్థలలో ప్రచారం నిర్వహించిన టీడీపీ సీనియర్ నేతలు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 31 ప్రభాతవార్త

టీడీపీ బలపరిచిన పట్టభద్రుల పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థిని ఆశీర్వదించాలని టీడీపీ సీనియర్ నాయకులు పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు వైపి రమేష్ ప్రచారం నిర్వహించారు. సోమవారం పట్టణంలోని స్థానిక శ్రీవివేకానంద, రత్నాకర్ విద్యా సంస్థలో పనిచేస్తున్న పట్టభద్రులను కలిసి టీడీపీ బలపరిచిన అభ్యర్థికే మీఅమూల్యమైన ఓటువేయాలని అభ్యర్థించారు. అనంతరం తప్పకుండా పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తప్పకుండా తమ ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. మీదోపాటు మీకు తెలిసిన వారితో కూడా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్లుజాబితా నమోదు చేయించుకునేలా చైతన్యం తీసుకురావాలని కోరారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పకుండా తేదేపా బలపరుస్తున్న అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కంబదూరు టిడిపి మండల కన్వీనర్ శివన్న, పాపంపల్లి రామాంజినేయులు, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచు లాల్‌కృష్ణ, గొర్ల గోవిందరాజులు, హనుమంతరెడ్డి, సుధాకర్, రామకృష్ణ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లను అభ్యర్థిస్తున్న టీడీపీనేతలు

సచివాలయంను తనికీ చేసిన ఎంపిడీఓ

సచివాలయ నిర్మాణపనులను పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం అక్టోబర్ 31 ప్రభాతవార్త, : మండలకేంద్రంలో నూతన సచివాలయ నిర్మాణపనులను సోమవారం ఎంపిడీఓ వెంకట్‌నాయుడు, పిఆర్‌జేయి విజయ్‌క్రిష్ణ పరిశీలించారు.నిర్మాణంలో నాణ్యతను పాటించాలని తెలియజేశారు నిర్మాణపనులు వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం వేపులపర్తి సచివాలయంను తనికీచేసి రికార్డులను పరిశీలించారు సిబ్బంది హాజరు విషయంలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలుతప్పవనిఅన్నారు.అర్హులైనవారికి సంక్షేమ ఫలాలు అందించడంలో అలసత్వం వహించొద్దని అన్నారు. అనంతరం ప్రభుత్వ భవనాలు సచివాలయం,అర్‌బీకే,వెల్‌నెస్ సెంటర్ నిర్మాణపనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంఛాయితీ కార్యదర్శి సత్యమ్మ పాల్గొన్నారు

టిడిపి బలపర్చిన ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించండి-టిడిపి సీనియర్ నేతలు

ప్రైవేటు కళాశాలల్లో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

కళ్యాణదుర్గం, ప్రభాతవార్త: రాయల సీమ పశ్చిమ జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించా లని ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, గ్రాడ్యు యేట్లను తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు విజ్ఞప్తి చేసారు. సోమవారం పట్టణంలోని శ్రీ వివేకానంద, రత్నాకర్ విద్యాసంస్థలను సీనియర్ నాయకుల బృందం కరణం రామ్మోహన్‌చౌదరి, మోరేపల్లి మల్లికార్జున,వై.పి రమేష్‌లు పర్యటించి ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులైన ఉపాధ్యాయులను సిబ్బంది సమావేశాన్ని నిర్వహించి, విద్యావంతులందరూ విజ్ఞతగా వ్యవహరించి, విద్యావంతుల సమస్యలపై పోరాటం సాగించే టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాలరెడ్డిని అత్యధిక మెజారిటీతో ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. గ్రాడ్యుయేట్లు అందరూ సమోదు చేసుకోవాలని, అలసత్వం వద్దని, విలువైన ఓటుహక్కును అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు శివన్న, పాపంపల్లి రామాంజనేయులు, శ్రీనివాసరెడ్డి, లాల్‌కృష్ణ, గోవిందరాజులు, హనుమంతరెడ్డి, సుధాకర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌ఓలకు పనిభారం తగ్గించండి

తహశీల్దారుకు అర్జీ ఇస్తున్న విఆర్‌ఓలు

బొమ్మనహాళ్, అక్టోబర్ 31 ప్రభాతవార్త : మండల పరిధిలోని విఆర్‌ఓలు సోమవారం తహశీల్దారు శ్రీనివాసులుకు రాష్ట్ర విఆర్‌ఓల యూనియన్ ఆదేశాల మేరకు రాత పూర్వకమైన అర్జీ ఇచ్చారు. అనంతరం వారుమాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఇంటి పట్టాలు, నవరత్నాలు, రేషన్‌కార్డులు, అన్ని సంక్షేమ పథకాలు శక్తి వంచన లేకుండా, సమయపాలన లేకుండా సేవలు అందించి కొంతమంది విఆర్‌ఓలు బిపి,షుగర్, గుండెపోటుకు గురై ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పనిభారాన్ని తగ్గించాలని, ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిటి భోగన్నగౌడ్, ఆర్‌ఐ బాలకృష్ణ, విఆర్‌ఓల సంఘం అధ్యక్షురాలు సుజాత, జిల్లా విఆర్‌ఓల సంఘం జాయింట్ సెక్రెటరీ యుగంధర్, విఆర్‌ఓలు పర్వీన్, సృతి, గోపాల్, రాముడు, రవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన డాక్టర్లు

విధుల్లో చేరిన డా.మల్లీశ్వరి

బొమ్మనహాళ్, అక్టోబర్ 31 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా డాక్టర్ బికె.మల్లీశ్వరి దర్గా హొన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్ రఫియా సుల్తానా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్ని వైద్య సేవలు అందించడం మా కర్తవ్యమని, 24 గంటలో ప్రభుత్వ వైద్యసేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాలను ఆరోగ్యశ్రీ, 108, 104 సేవలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తామని వారు తెలిపారు.

వ్యాసరచన పోటీల్లో బహుమతి అందుకున్న గోరంట్ల కానిస్టేబుల్

బహుమతి అందుకుంటున్న కానిస్టేబుల్

గోరంట్ల, అక్టోబర్ 31 ప్రభాతవార్త : మహిళల భద్రతలో భాగంగా కీలకపాత్ర పోషిస్తున్న మహిళా పోలీసు విధులు అనే అంశంపై సత్యసాయి జిల్లా ఎస్పి కార్యాలయంలో వ్యాసరచన, వృత్వపు పోటీలు నిర్వహించగా ఈ వ్యాసరచన పోటీల్లో గోరంట్ల పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ భగవాన్‌కుమార్ మొదట విజేతగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కానిస్టేబుల్ భగవాన్‌కుమార్‌కు బహుమతి రూపంలో 5 వేల రూపాయలను జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్‌సింగ్, జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అందచేశారు. ఈ సందర్భంగా భగవాన్‌కుమార్ మాట్లాడుతూ మహిళల భద్రత మరియు వారి బాగోగులు చూడాల్సిన పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీల్లో భాగంగా జిల్లాలో మొదటి విజేతగా ఎన్నికైనందుకు చాలా సంతోషం గర్వంగా వుందని జిల్లా అధికారుల నుండి బహుమతి అందుకోవడం మరింత ఉత్తేజాన్ని అందించిందని ప్రజాసేవతో పాటు మహిళా రక్షణకై మరింత ఉత్సాహంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల పోలీసులతో పాటు మండల ప్రజలు భగవాన్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వాసుపత్రి తనిఖీ

తనిఖీ చేస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 31 ప్రభాతవార్త : ప్రభుత్వాసుపత్రిని సత్యసాయి జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి కృష్ణయ్య సోమవారం తనిఖీ చేశారు. లేపాక్షిలోని 12 పంచాయతీలు వారిగా చిన్నపిల్లలకు వృద్ధులకు వికలాంగులకు రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టీకాలు పంపిణీ జరుగుతున్నాయా లేదా అని ఆయన ఆరా తీశారు. ప్రభుత్వాసుపత్రిలో టీకాల కొరత ఏ వ్యాధులు టీకాలు అందుబాటులో వున్నాయా లేదా అన్న దానిపై రికార్డులు తనిఖీ చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్‌వైజర్ లక్ష్మన్న, డాక్టర్ వెంకట్, కృష్ణ, డాక్టర్ సోదరనాయక్, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బంద్ ప్రభావం నిల్

సిఐలకు సూచనలు ఇస్తున్న డిఎస్‌పి

హిందూపురం, అక్టోబర్ 31 ప్రభాత వార్త : హిందూపురం వైకాపా నేత చౌళూరు రామకృష్ణారెడ్డి హత్య కేసులో అసలు నిందితులను పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపిస్తూ రెడ్డి జెఎసి సోమవారం హిందూపురం బంద్‌కు పిలుపునివ్వగా పలువురు మద్దతు పలికారు. అయితే బంద్ ప్రభావం హిందూపురంలో కనిపించలేదు. ఉదయం నుండే పట్టణంలో వాణిజ్య సముదాయాలు, జనసంచారం యదావిధిగా కొనసాగింది. రెడ్డి జెఎసి బంద్‌కు పిలుపునివ్వడంతో ఉదయమే పోలీసులు పలువురిని అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఇదిలా వుండగా రెడ్డి జెఎసి బంద్‌కు పిలుపునివ్వడంతో ఇదే సామాజిక వర్గానికి చెందిన వారి దుకాణాలు తెరుచుకుని వుండడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఇన్‌చార్జ్ డిఎస్‌పి రమాకాంత్ పలువురు సిఐలతో కలిసి పట్టణంలో పర్యటిస్తూ అనుమతి లేకుండా బంద్ నిర్వహిస్తే చర్యలు తప్పవని డిఎస్‌పి హెచ్చరించారు.

వల్లభాయ్‌పటేల్‌కు బిజెపి నివాళి

సర్దార్‌వల్లభాయ్‌పటేల్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

హిందూపురం టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త : భారతదేశ తొలి ప్రధాని సర్దార్‌వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద వల్లభాయ్‌పటేల్ చిత్రపటానికి స్థానిక బిజెపి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారధి మాట్లాడుతూ దేశ సమగ్రతకు, సార్వభౌమాధికారానిక

03ATP31 FFFF_03ATP31 FFFF.qxd 31-10-2022 PM 11:07 Page 1

దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు అమోఘం

- జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జాతీయ ఏకత్వ దినం

- ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు

అనంతపురం క్రైం, అక్టోబర్ 31 ప్రభాతవార్త

దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు అమోఘమని, స్ఫూర్తి దాయకమని అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, హనుమంతులు సంయుక్తంగా పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకిత మవుదామని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఆదే శాల మేరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలో జాతీయ ఏకత్వ దినోత్స వ వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా సార్దర్‌వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విశాల భారతావనిని ఏక తాటిపై నడిపించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం మనకు ఆదర్శప్రాయమన్నారు.

ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు :

అనంతపురంజిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు జెండా ఊపి ప్రారంభించారు. పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ ఈ ఐక్యతా పరుగు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నుంచి ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్, సప్తగిరి సర్కిల్, రాజీవ్ గాంధీ సర్కిల్, మీదుగా తిరిగి డిపిఓకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, సిఐలు రవిశంకర్‌రెడ్డి, కత్తి శ్రీనివాసులు, జాకీర్ హుస్సేన్, ఆర్ఐ శివరాముడు, ఎస్సైలు జమాల్ బాషా, వలీబాషాలు, ఆర్ఎస్ ఐలు రాజశేఖర్‌రెడ్డి, ప్రదీప్‌సింగ్, ప్రవీణ్‌కుమార్, బాలాజీ నాయక్, పురుషోత్తం, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏకత్వ దినోత్సవ వేడుకలు సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పామిడి అభివృద్ధిపై ఎమ్మెల్యే వైవీఆర్ ప్రత్యేక దృష్టి

- త్రాగునీటి సమస్యకు పరిష్కారానికి బోర్లు వేయించిన అధికారులు, నాయకులు

పామిడి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

పామిడి అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికను రూపొందించిన గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నారని వైసీపీ నాయకులు లావనూరు మధుసూదన్‌రెడ్డి, హాజీ రుక్మాన్, ఆసిఫ్ పేరొ్కన్నారు. పట్టణ త్రాగునీటి సరఫరాకు శాశ్వత పరిష్కా రం చూపించటం కోసం సోమవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం సమీపంలో ఎంపిడిఓ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పర్యవేక్షణలో వైసీపీ నాయకులు లావనూరు మధుసూ దన్‌రెడ్డి, హాజీ రుక్మాన్, ఆసిఫ్‌లు బోర్లు వేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పామిడి ప్రజల అభ్యర్థన మేర కు ఎన్నికల హామీలో బాగంగా పామిడి నగరపంచాయతీని గ్రామపం చాయతీగా మార్పు చేస్తూ ప్రభుత్వంతో జి.ఓను విడుదల చేయించిన ఎమ్మె ల్యే వై.వెంకట్రామిరెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, గ్రామీణ, పంచాయతీరాజ్ శాఖల మంత్రులతో చర్చించి పామిడి అభివృద్ధికి ప్రత్యేక నిధులను అందించాలని కోరటం జరిగిందన్నారు. ఎంపిఆర్ డ్యాం నుండి పెన్నానదికి నీటిని విడుదల చేయటం కారణంగా బోర్లు ముంపుకు గురై నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే ట్యాం కర్ల ద్వార త్రాగునీటని సరఫరా చేయించటం జరిగిందన్నారు. వైవీఆర్ ట్రస్టు ద్వార ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ సేవా కార్యక్రమా లను కొనసాగి స్తూనే ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు పైప్‌లైన్ ద్వార త్రాగునీటిని సరఫరా చేసేందుకు శ్రీ సత్యసాయి ప్రాజెక్టు వారితో చర్చించిన ఎమ్మెల్యే అక్కడి సంపుల ద్వార ట్యాంకు లకు నీటిని పంపింగ్ చేయిస్తూనే భవిష్యత్తులో త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా బోర్లను వేయిస్తున్నారని తెలియజేశారు.

బోర్ వేయిస్తున్న అధికారులు, వైసీపీ నాయకులు

మండల స్థాయి క్రీడా పోటీల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ చైతన్య బాలికల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులు ఇటీవల జరిగిన మండల్ పరిధిల క్రీడా ఎంపికలో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఏజిఎం సుబ్బారెడ్డి గెలుపొందిన విజేతలను అభినందించారు. దృఢమైన శరీరం, దృఢమైన జ్ఞానానికి పునాది అన్నారు. ఈ ఆటల పోటీలలో త్రోబాల్ అండర్-17 విభాగంలో కుశల, చైత్రంజలి, నందిని, పూజ ఎంపికయ్యారు. త్రోబాల్ అండర్ 14 విభాగంలో స్పందన, వైష్ణవి, అస్మిత, భవ్యశ్రీ ఎంపికయ్యారు. కోకో అండర్-17లో మోక్షిత, జోషిక, స్మితలు ఎంపికయ్యారు. కోకో అండర్-14 విభాగంలో సాయి కీర్తన, భవ్యశ్రీ, నందిని ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో జాహ్నవి మొదటి, జైసాయి లీల రెండవ, స్నేహిత మూడవ స్థానంలో ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో కాంచన, పౌర్ణమిలు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్స్ పరుగు పందెంలో ప్రణతి మొదటి స్థానాన్ని 200 మీటర్లపందెంలో ఉమశ్రీ రెండవ స్థానాన్ని, 400 మీటర్స్ పందెంలో టి.ప్రణతి రెండవ స్థానాన్ని, షార్ట్ పుట్ చరిత మొదటి స్థానాన్ని, చైత్రంజలి రెండవ స్థానాన్ని, లాంగ్ జంప్ విభాగంలో చరిత ఐదవ స్థానాన్ని, జావలిన్‌త్రోలో చందు మొదటి స్థానాన్ని, చరిత రెండవ స్థానానికి ఎంపికయ్యారు. డిస్కర్ త్రో చైత్రాంజలి మొదటి స్థానానికి ఎంపకయ్యారు. అండర్14-100 మీటర్స్ విభాగంలో సాయి కీర్తన మూడవ స్థానం, 200 మీటర్స్ విభాగంలో దివ్యశ్రీ మూడవ స్థానం,షార్ట్‌పుట్ విభాగంలో సాయి హారిక మొదటి స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సమీనా ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ షమీనా, డీన్ సత్యనారాయణ, చంద్ర మోహన్, పిఈటి సుగుణ, శ్వేత తదితర ఉపాధ్యాయ బృందం అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాలల ఏజిఎం

గిరిజనులకు అన్యాయం చేసే జీఓ 52ను వెంటనే రద్దు చేయాలి

- గిరిజన జేఏసి కో కన్వీనర్ సాకే వీరాంజనేయులు

అనంతపురం రూరల్,అక్టోబర్31ప్రభాతవార్త:

రాష్ట్రంలోని గిరిజనులపై సిఎం జగన్ ప్రభుత్వం పక్షపాత వైఖరిని చూపిస్తూ గిరిజనులకు అన్యాయంచేసే విధంగా జీఓ నెంబర్ 52ను తీసుకురావడం జరిగిందని జీఓ 52ను వెంటనే రద్దు చేయాలని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి,గిరిజన జేఏసి కో కన్వీనర్ సాకే వీరాంజనేయులు,గిరిజన సంఘాల నాయకులు తెలిపారు.సోమవారం జీఓ నెంబర్ 52ను రద్దు చేయాలని కోరుతూ అంబేద్కర విగ్రహం వద్ద నిరసన తెలిపి అక్కడ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా పోయి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సాకే వీరాంజనేయులు,గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ సిఎంజగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని గిరిజనల పట్ల పక్షపాత వైఖరిని చూపిస్తూ గిరిజనులకు తీవ్రమైన అన్యాయం చేయడం జరుగుతుందన్నారు.జీఓ 52ను రద్దు చేయాలని ఆందోళనలు చేస్తున్న గిరిజనులను అక్రమంగా అరెస్ట్ చేయడం జరుగుతుందని ఈ అక్రమ అరెస్టులకు,కేసులకు బయపడే పరిస్థితులు లేవని జీఓ 52ను రద్దు చేయక పోతే రాష్ట్రంలోని దళితులను గిరిజనులను ఒకటీ చేసి జీఓను రద్దు చేసే వరకు దశలవారి ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు గుజ్జుల లక్ష్మణ్‌కుమార్, సుబ్బారాయుడు,శివశంకర్ నాయక్,సాకే చిరంజీవి, మల్లికార్జున,వెంకటేష్ వీరితోపాటు వందలాది మంది గిరిజనులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న గిరిజన సంఘాల నాయకులు

కమ్మభవన్‌లో నిత్యావసర సరుకుల పంపిణీ

అనంతపురం అర్బన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

.ప్రతి మనిషికి జీవించాలంటే కంటి చూపు చాలా అవసరం అందుకనే దాదాపు 500 మందికి పైనే కమ్మ సంఘం నాయకుల ముందు చూపుతో ఆదివారం రోజున నిరు పేదలకు కంటి చూపు పరీక్షలు చేయించి అవసరమైన వారిని నేడు కడప పుష్ప గిరి ఆసుపత్రిలో ఆపరేషన్లు ఉచితంగా చేయించి వందల సంఖ్యలో కంటి అద్దాలను ఉచితంగా ఇవ్వనున్నారు. దీంతోపాటు అనంతపురం నగరంలో చంద్రబాబునాయుడు కాలనీ, ఆజాద్ నగర్, ఆరో రోడ్డు, రజకనగర్, యువజన కాలనీ మొదలైన చోట్ల నివా సం ఉండే నిరుపేదలు వరదల్లో ఇల్లు నీట మునిగిసమస్తము కోల్పోయిన నిర్బాగ్యులకు ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఇల్లు తిరిగి దాదాపు 1000 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ టోకెన్లను స్వయంగా పంపిణీ చేశారు. అందులో భాగంగానే సోమవారం ఉదయం, సాయంత్రం దాదాపు 500 మందికి వారికి సరుకులు నిత్యావసర సరుకుల బ్యాగులను అందజే శారు. మరో 500 మందికి రేపు అందజేయనున్నారు. ఈ సందర్భంగా కమ్మ సం ఘం జిల్లా అధ్యక్షులు బాంబే డయింగ్ నాగన్న మాట్లాడుతూ.. కంటి చూపు లేని వారికి సాయం చేయడం, వరదల్లో నష్టపోయిన వారికి కనీసం 15 రోజులైనా తిండి పెట్టడం మాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. అంతే కాకుండా విద్య, వైద్యం అనేక రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తు న్నామని భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు కమ్మ సంఘం ఆధ్వర్యంలో తరచుగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్య క్షులు బాంబే డయింగ్ నాగన్న, సరిపూటి సూర్యనా రాయణ, మాసినేని రామ య్య, సివి కొండయ్య, ఆర్‌వి.నాయుడు, శంకర్, గొర్తి వెంకటేషులు, పవ్పురు, సుబ్బయ్య, రూపమేడికల్స్, రామకృష్ణ, సరిపూటి రమణ, రాజా రావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీశైలం బ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

శింగనమల, అక్టోబర్ 31 ప్రభాతవార్త

కార్తిక మాసం మొదటి సోమవారం సందర్భంగా శ్రీశైలం శ్రీబ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్య సలహాదారులు ఆలూరు సాంబశి వారెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీశైలం బ్రమరాంబ మల్లికార్జునస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే దంపతులు

వర్మీ కంపోస్టు షెడ్డు పరిశీలించిన డిపిఓ

శింగనమల, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి పంచాయితీలోని వర్మి కంపోస్టు షెడ్డును జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకర్‌రావు సోమవారం పరిశీలించారు. ఆయన ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ.. వాన పాములకు సరిపడే పోషకాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచు దేగల లలితమ్మ, ఇఒఆర్డి శివనారాయణరెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ సభ్యులు తెలుగు దేశం పార్లమెంట్ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, పంచాయితీ కార్యదర్శిలు మహ్మద్ రఫి, నాగరాజు, మాజీ సర్పంచు నారాయణస్వామి, దేగల శ్రీనివాసులు, కోట్రెడ్డి, దేగల హరి తదితరులు పాల్గొన్నా రు.

కడప న్యాయస్థానానికి హాజరైన టీడీపీ నేతలు

శింగనమల, అక్టోబర్ 31 ప్రభాతవార్త

పులి వెందులలో రెండు సంవత్సరాల క్రితం తెలుగు దేశం పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలోపాల్గొన్న శింగనమల మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిది బ్యాళ్ల సుదర్శన్, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు కావడంతో సోమవారం కడప న్యాయస్థానానికి హాజరయ్యారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాసరి గంగాధర్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు బండి పరుశురామ్, ఎం.ఆదినారాయణ, శింగనమల నియోజకవర్గ బిసి సెల్ బెస్త నారాయణస్వామి, దేరంగుల శంకరయ్య, రంగస్వామి తదితరులు అండగా వెళ్లారు.

మూడు చక్రాల వాహనానికి దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ, విజయవాడ వారు జిఓఎంఎస్ నెంబర్ 10 మహిళా, శిశు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ తేది 22/03/2021 ప్రకారం అనంతపురం జిల్లాలోని శారీరక విభిన్న ప్రతిభావంతులకు నియోజకవర్గానికి 10 చొప్పున మోటారు మూడు చక్రముల వాహనం మంజూరుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరడమైందని, ఇతర వివరాలకు 9866782326, 08554-232380లో సంప్రదించాలని వారు సూచించారు.

జాతీయ స్థాయి సెమినార్ ముగింపు

ఎస్కేయూ, అక్టోబర్ 31 ప్రభాతవార్త

జీవ రుగ్మతలు నివారణ అంశాలపై జాతీస్థాయి సెమినార్ ముగిసింది. ఉదయం డాక్టర్ బానప్ప సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు కురుకుటి శ్రీనివాసులు ఉపన్యాసాలు చేశారు. మధ్యాహ్నం ఆచార్య సరళకుమారి దంపతులను ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, రెక్టార్ మల్లికార్జునరెడ్డి, రిజిస్ట్రార్ లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ సోమశేఖర్ సైన్స్ కళ్శాశాల ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్, వివిధ విభాగాల ఆచార్యులు ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు పరిశోధకులు ఆచార్య సరళకుమారి సేవలను కొని యాడారు. ఆమె సేవలను వర్సిటీ ఖచ్చితంగా గుర్తించుకుంటుందని వక్తలు అభిప్రాయ పడ్డారు.

సిపిఎస్ రద్దు తప్ప మరొక ప్రత్యామ్నాయాన్ని యుటిఎఫ్ అంగీకరించదు

- యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్ప అధ్యక్షతన అత్యవసర సమావేశం జిల్లా పరిషత్ హాల్‌లో జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ఏపిజెఎల్ఐ, పిఎఫ్‌లోన్లు, పైనల్ పేమెంట్లు వెంటనే మంజూరు చేయా లని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో పాత పెన్షన్ విధానం అమలు చేస్తానన్న ముఖ్యమంత్రి ఇప్పుడు మాట మార్చి సిపిఎస్ రద్దు చేయకపోగా దాని స్థానంలో జిపిఎస్ అనే దుర్మార్గమైన పెన్షన్ విధా నాన్ని మన రాష్ట్రంలో అమలు చేయలనుకోవడం ఉద్యోగ ఉపాధ్యా యుల్లో తీవ్ర ఆందోళన నెలకొం దని, ప్రతిపక్ష నేతగా ఆయన చేసిన పాద యాత్రలో అనేక సమావేశాల్లో సిపిఎస్ అనే మూడు అక్షరాల కనపడగానే పూనకం వచ్చిన విధంగా వారం రోజుల్లో రద్దు చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు నాకు అవగా హన లేదంటున్నారన్నారు. సిపిఎస్ రద్దు తప్ప మరొక ప్రత్యా మ్నాయాన్ని యుటిఎఫ్ ఎప్పటికీ అంగీకరించదని రద్దు చేయకపోతే పోరా టాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని అరెస్టు చేయడాన్ని వారు ఖండిస్తూ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అది గుర్తించాలన్నారు. వెంటనే జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన జెఎసి నాయకులు మల్లికార్జుననాయక్, సాకే చిరంజీవి, శివశంకర్‌నాయక్, సాకే వీరాంజినేయులు, రవీంద్రనాయక్, సాకే సుబ్బరాయుడు, రమేష్‌నాయక్, పోల మహేష్, ఉమామహేశ్వరి, చిన్ననాయక్, పోలావీర,సాకే రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో పరీక్షల రుసుం చెల్లించండి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

2022-23 విద్యా సంవత్సరమునకు సంబంధించి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలకు 1 నుంచి 10 తరగతులకు స్కెర్బ్ వారిచే తయారు చేయబడిన ప్రశ్నపత్రాలు క్లాస్ రూమ్ బేస్డ్ అసెస్మెంట్‌కు సంబంధించి 3 సార్లు, ఫార్మేట్ అసెస్మెంట్‌కు 2 సార్లు, సమ్మేటివ్ అసెస్మెంట్‌కు ఒకసారి డిసిఇబి ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని డిఇఓ శామ్యూల్, డిసిఇబి సెక్రెటరీ లోకేశ్వర్‌రెడ్డి సోమవారం ప్రకటన తెలిపారు. ఈ ప్రశ్న పత్రములు పంపిణీ చేసినందుకుగాను డిసిఇబికి ప్రశ్న పత్రముల రుసుముగా ఒక్కొ విద్యార్థికి 1 నుంచి 5 తరగతులకు రూ.150, 6 నుంచి 10 తరగతులకు 200గా డిసిఇబి బోర్డు నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబంధించి పరీక్ష రుసుమును ప్రభు త్వమే చెల్లిస్తుందన్నారు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ యాజమాన్య పాఠశాలలు, అన్ని రకముల ఆశ్రమ (రెసిడెన్షియల్) పాఠశాలలు మాత్రమే పరీక్ష పత్రాల రుసు మును డిసిఇబి అకౌంట్‌కు నవంబర్ 2వ తేదిలోపు ఆన్‌లైన్‌లో చెల్లించాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా ఎలా చెల్లించాలి అనే విషయం మండల విద్యాది. కారి ద్వారా పాఠశాలకు తెలియజేస్తామన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఏక్తా దివాస్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల (అటానమస్)లో సోమవారం ఏక్తా దివస్‌ను పురస్కరిం చుకుని ప్రిన్సిపాల్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్‌వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడమే కాకుండా, స్వాతంత్ర్యనంతరం కూడా ఎనలేని సేవలను అందించారని, భారతదేశంను ఒక్క తాటిపైకి తీసుకురావడంలో, స్వదేశీ సంస్థానాల విలీనీకరణలో చాలా సాహ సోపేతమైన నిర్ణయాలు తీసుకుని, విజయాన్ని సాధించారన్నారు. దీనిని ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని, మనము ఐక్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు జయలక్ష్మి, చలపతి, లెక్చరర్లు ఈశ్వర్‌రెడ్డి, అ య్యన్న, శ్రీధర్, సూగప్ప, శ్యామ్‌ప్రసాద్, బాలాజీనాయక్ తదితర అధ్యాప క బృందం, విద్యార్థినీ, విద్యార్థులు ఏక్తా దివాస్ ప్రతిజ్ఞను చేయడం జరిగింది.

ఏక్తా దివాస్ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు

ప్రజల ఐక్యతే ప్రగతికి పునాది

- ఐక్యంగా ఉండి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశలు నెరవేరుద్దాం

- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చార్యా డా.మైరెడ్డి నీరజ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సెంట్రల్ హాల్‌లో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచా ర్య డా.మైరెడ్డి నీరజ, అధ్యక్షతన జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ నీరజ మాట్లాడుతూ.. ఖండ ఖండాలుగా విడిపోయిన భారతదేశాన్ని ఐక్యం చేసి యునైటెడ్ ఇండియాగా జాతిను నిలపడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్‌గారి సేవలు మరువలేనివని, మనమంతా ఐక్యతతో పనిచేసి నవభారత నిర్మాణాన్ని నిర్మించాలని, అభి వృద్ధి చెందిన భారతదేశంగామన దేశాన్ని నిలపడంలో ప్రజల మధ్య ఐక్యత చాలా అవసరమని, మనమంతా ఐక్యతతో ఉండడం వలన ఏదైనా సాధిం చగలుగుతామని, కుల మతాలకు, ప్రాంతాలకు, వర్గ విబేధాలకు లింగ వివక్షతకు తావు లేకుండా, మన దేశాన్ని ఐక్యంగా నిల పడంలో యువతదే కీలక పాత్ర అని మెడికోలతో మాట్లాడారు. ఈ కార్యక్రమ ంలో శరీర అంతర్నిర్మాణ శాస్త్ర విభాగాధిపతి ఆచార్య డా.జయమ్మ, సహాచార్యులు డాక్టర్ వాణిశ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ భానుమతి, డాక్టర్ షహజీర్, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు, మల్లికార్జున, 2021వ బ్యాచ్ మెడికల్ స్టూడెంట్ పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అంబేద్కర్ స్టడీత సర్కిల్‌ని వెంటనే ప్రారంభించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఎస్‌యుఐ నరేష్ యనమల

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవనాన్ని 2016వ సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ ఇప్పటికీ ప్రారంభించలేదని, ఇప్పటికైనా చొరవ చూపి ప్రారంభించాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ యనమల మాట్లాడుతూ.. ఎస్సీ నిరుద్యోగులకి పోటీ పరీక్షలకి శిక్షణ ఇవ్వడం కొరకు నిర్మించిన అంబేద్కర్ స్టడీ సర్కిల్ నిరా ్మణం పూర్తి చేసుకుని దాదాపు 6 సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రారంభానికి నోచు కోలేదని, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన స్టడీ సర్కిల్ నిరుద్యోగులకి ఏ మాత్రం ఉపయోగపడడం లేదని, మెయింటేనెన్స్ లేక ఆ భవనం పూర్తిగా భూతుబంగ్లాగా తయారైందన్నారు. ఇప్పటికైనా జిల్లా సంబంధిత అధికారులు చొరవ చూపి కరువు జిల్లా నిరుద్యోగులకి ఈ అంబేద్కర్ స్టడీ సర్కిల్ బాసటగా ఉండేందుకు కృషి చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓబులేసు, నాయకులు రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నరేష్ యనమల

గ్రామ ప్రజల ఆరోగ్య రక్షనే తమ బాధ్యత

- రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి

అనంతపురం రూరల్, అక్టోబర్31ప్రభాతవార్త:

గ్రామ ప్రజల ఆరోగ్య రక్షనే తమ ముఖ్య బాధ్యతాని రుద్రం పేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి తెలిపారు. అనంత రూరల్ మండలంలోని రుద్ర ంపేట పంచాయితీలో దోమల నివారణ కోసం పాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రుద్రం పేట పంచాయితీలో నివాసించే ప్రజలు డెంగ్యూ, మలేరియా,టై ఫాయిడ్ లాంటి రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్య రక్షనే తమ బాధ్యత అనే సంకల్పంతో గ్రామ ప్రజలకు దోమలు కుట్టకుండా దొమల నివారణ కోసం గ్రామ మొత్తం పాగింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామ ప్రజలు ఆరోగ్యశాఖ అధికారుల సూచనలు, సలహాలను పాటించి ఆరోగ్యాలలను కాపాడు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఆదినారాయణ నాయక్, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో పాగింగ్ చేస్తున్న సర్పంచ్ సుగాలి పద్మావతి.

కుక్కల దాడిలో 65 గొర్రెపిల్లలు మృతి

ఆత్మకూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త

గొర్రెపిల్లల మందపై కుక్కలు దాడి చేయ్యడంతో 65 గొర్రె పిల్లలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పి.యాలేరు గ్రామంలో జరిగింది. బాధితులు కురబ బాలకృష

04ATP31_04ATP31.qxd 31-10-2022 PM 10:57 Page 1

రాప్తాడు నియోజకవర్గంలో చురుగ్గా ఓటరు నమోదు కార్యక్రమం

- రామగిరి మండలంలో పట్టభద్రుల ఓటరు నమోదును పరిశీలించిన పరిటాల సునీత - ఓటరు నమోదులో మనం మొదటిస్థానంలో ఉండాలి - కార్యకర్తలకు, నాయకులకుమాజీ మంత్రి పరిటాల సునీత సూచన

రామగిరి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రి య వేగంగా సాగుతోంది. మాజీ మంత్రి పరిటాల సునీత ఈ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సోమ వారం కూడా రామగిరి మండల కేం ద్రంలోని టీడీపీ కార్యాల యంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రామగిరి మండలంలోని పార్టీ నాయకులతో సమావేశం నిర్వహిం చారు. సోమవారం ఒక్కరోజే వంద మందికిపైగా పట్టభద్రుల ఓటు కోసం నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. మరికొన్ని రోజుల్లో రాయలసీమ పశ్చిమ నియోజక వర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు, ఎన్ని కలు ముగిసే వరకు విశ్రమించకుండా పని చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిరాంగోపాల్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాల న్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై చదువుకున్న వారు, ఉద్యోగ, ఉపాధ్యా యులు ఎంత ఆగ్రహ ంగా ఉన్నారో చెప్పే విధంగా విజయం ఉండాలన్నారు. మరోవైపు ఓటరు నమోదులో కూడా రామగిరి టాప్‌లో ఉండేలాచూడా లన్నారు. పార్టీ కార్యకర్త లు అన్ని గ్రామాల్లో పట్టభద్రులతో ఓటరు నమోదు చేయించాలన్నారు. ఇదే కార్యక్రమంలో ఇటీవల భారీ వర్సాలకు జరిగిన పంట నష్టం మీద మాజీ మ ంత్రి పరిటాల సునీత ఆరాతీశారు. అధికారులు అంచనా వేసి నష్టానికి వాస్తవ పరిస్థితికి చాలా తేడా ఉందని పరిటాల సునీత ద ృష్టికి తీసుకొచ్చారు. రాప్తాడు నియోజకవర్గంలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం ఇవ్వాలని, అధికారులు ఈ క్రాప్ ఆధారంగా పంట నష్టం అంచనా వేయాలని డిమాండ్ చేశారు.

నివాళులు అర్పిస్తున్న పరిటాల సునీత కుటుంబ సభ్యులు

టీడీపీ నేతలను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

టీడీపీ నాయకులు డీలర్ నారాయణప్ప, గొళ్ల ముత్యాలప్ప గార్లకు సునీత పరామర్శ :

రామగిరి మండలం నసనకోట పంచాయితీ ముత్యాలంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తేదేపానాయకుడు, డీలర్ నారాయణప్ప, నసనకోట గ్రా మానికి చెందిన గొళ్ల ముత్యాలప్ప గార్లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యా రు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న పరిటాల సునీత, నేరుగా వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ధర్మవరపు నాగేశ్వరరావు వర్ధంతి కార్యక్రమంలో పరిటాల సునీత :

మాజీ మంత్రి పరిటాల సునీత చిన్నాన్న ధర్మవరపు నాగేశ్వరరావు మూడవ వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వెంకటాపురంలోని ఆయ న ఘాట్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. తనకు చిన్నాన్నతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

అధిక వర్షాలకు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాల్సిందే..

- లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే వేలల్లో చూపిస్తున్న రెవెన్యూ అధికారులు - నష్టం అంచనా నివేదికలు సరిచేయకపోతే అధికారుల చొక్కా పట్టుకుని నిలదీయండి - రైతులకు అనుకూలమైన విధానాలు ఈ ప్రభుత్వంలో లేవు - సిపిఐ రాష్ట్ర కార్యదర్శిరామకృష్ణ

అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అధిక వర్షాలకు లక్షల ఎకరాల్లో రైతులు పంటలు నష్టపోతే రెవెన్యూ అధికారులు వేలల్లో చూపిస్తు న్నారని సర్వే నివేదికలు తప్పుల తడకగా మారాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఏపి రైతు సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ సంయుక్తంగా పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుదేలైన పంటలను ఈ నెల 27 నుంచి 3 రోజులపాటు సిపిఐ, రైతు సంఘం జిల్లా నాయకులు పరిశీ లించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనష్టపోయిన రైతులకు వెంట నేపరిహారం చెల్లి ంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఐ, రైతు సంఘం నేతలు జిల్లా కలెక్టరేట్ ఎదుట దర్నా నిర్వహించారు. ఎపి రైతు సంఘం జిల్లా వర్కిం గ్‌ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ నేత రామకృష్ణ, ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌తోపాటు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ఉమ్మ డి అనంతపురం జిల్లాలో అకాల వర్షాలు పంటలను పూర్తిగా దెబ్బతీశా యని వాటితో పాటు పలు చోట్ల ఇళ్లు కూలిపోయి ఆస్తులు సైతం నష్టపో యారని ఆవేదన వ్యక్తం చేశారు. విపత్కర పరిస్థితులు దాపురిం చిజిల్లాలో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిని వందల కోట్ల రూపాయల నష్టం జరిగింద న్నారు. అయితే కేవలం 9 వేల 8 వందల ఎకరాలు మాత్రమే పంట లు దెబ్బతిని 16.50 కోట్లు నష్టం జరిగిందని రెవెన్యూ శాఖ అధికారు లు అంచ నాలు తప్పుల తడకలుగా ఉన్నాయని అధికారులు బుద్ధిల కుండా వ్యవహరి స్తున్నారని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. లక్షల్లో రైతులు పంటలు నష్టపోయి న విషయం ప్రత్యేక్షంగా కనపడుతోందని సిపిఐ శ్రేణులు నష్ట పోయిన ప్రాంతాల్లో పర్యటించి బాధిత రైతుల ద్వారా పూర్తి సమా చారాం సేకరించారన్నారు. వెంటనే వాణి జ్య పంటలు నస్‌పటోయిన రైతులకు ఎకరాకు 25వేలు, పండ్లతోటలకు ఎకరాకు 50వేలు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. నగరం లోని ముంపు ప్రాంతాల్లో బాధితుల కుటుంబా నికి 10వేల రూపాయలు పరిహారం చెల్లించాలని, ఇళ్లు కాలిన వారికి పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం రాష్ట్రప్రధాన కార్య దర్శి ప్రసా ద్ మాట్లాడుతూ.. గత నాలుగు నెలలుగా అనంత జిల్లా అధిక వర్షాలు వ్య సాయ పంటలను అతలాకుతలం చేశాయని తద్వారా రైతులు పూర్తిగా నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలకు రైతా ంగం పచ్చి కరువును ఎదుర్కొంటోందని ప్రభుత్వం బాధిత రైతులను ఆదుకోవా లని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఏపి రైతు సం ఘం ఆధ్వర్యంలో ఇతర రైతు సంఘాల మమేకంతో ప్రభుత్వానికి బుద్ధి చెబుతా మని హెచ్చరించారు. ఈ కార్య్ర కమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి, ఎఐ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆయా నియోజకవర్గాల కార్యదర్శిలు, అనుబంధ సంఘాల నాయకులు, జిల్లా వ్యాప్తంగా వచ్చిన రైతులు తదిత రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శిరామకృష్ణ

మాట్లాడుతున్న రాష్ట్రప్రధానకార్యదర్శి ప్రసాద్

చార్జీలు ఫుల్.. సౌకర్యాలు నిల్

- ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించటంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం - టిడిపి సీనియర్ నేత, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి

పామిడి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

చార్జీలు ఫుల్.. సౌకర్యాలు నిల్ అన్న చందంగా ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవా ణా సంస్థ (ఆర్టీసీ) తయారైందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. పామిడి బస్టాండ్ అభివృద్ధికి పాటుపడుతూ ప్రయాణికులకు సౌకర్యాలను కల్పిం చాలని సోమవారం పిజేఆర్ ట్రస్టు అనంతపురం రీజనల్ మేనేజర్‌కు విన్నవిం చింది. అధిక చార్జీలను వసూలు చేయటంలో చూపిస్తున్న శ్రద్ధ ప్రయా ణికులకు సౌకర్యాలను కల్పించటంలో ఎందుకు చూపించటం లేదని అధికారు లను ప్రశ్నించారు. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణి కులు అనే క ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. పామిడి బస్టాండ్ అస్థ వ్య స్థాంగా తయారైందని ప్రాంగణమంతా చెత్తాచెదారం పేరుకుపోయి కం పుగొడుతోందని మరుగుదొడ్డి శిథిలావస్థకు చేరుకోవటంతో మహిళా ప్ర యా ణికులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రయాణికులకు కనీస సౌక ర్యాల ను కల్పించి వారి భద్రతకు భరోసా కల్పించటంలో ఆర్టీసీ అధికా రులు నిం ర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపిం చారు. ఇప్పటికైనా అస్థవ్యస్థంగా మారిన పామి డి బస్టాండ్ అభివృద్ధికి పాటుపడుతూ శిథిలావస్థకు చేరుకున్న మరుగు దొడ్డికి మరమ్మత్తులు చేయించి బస్టాండ్ ప్రాం గణం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకుని ప్రజారోగ్యాలను కాపాడాలని పెరుమాళ్ళ జీవానందరెడ్డి డిమాండ్ చేశా రు. స్పందించిన అనంతపు రం రీజనల్ మేనేజర్ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పిజేఆర్ ట్రస్టు సభ్యులు సత్యనా రాయణరెడ్డి, హరికృ ష్ణారెడ్డి, సుం కిరెడ్డి, సూర్యనారాణరెడ్డి, అశోక్, శ్రీరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ అభివృద్ధికి పాటుప డాలని విన్నవిస్తున్న దృశ్యం

ప్రెస్ క్లబ్‌ను ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే

తనకల్లు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మీడియా సోదరులు ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్‌ను హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్లమాధవ్, కదిరి ఎమ్మెల్యే డాక్ట ర్ పివి సిద్దారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ప్రింట్ మీడియా తనకల్లు మండలం అధ్యక్షులుగా ఎం పికైన రామకృష్ణారెడ్డి, సభ్యులను అభినందించారు. పేదల యొక్క ఇబ్బ ందులను, ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించడంలోను, ప్రభు త్వం నుండి చేయూ మంచి కార్యక్రమాలు ప్రజలకు వివరించడం లోను ముం దుంటారన్నారు. ప్రజల పక్షాన ఉండి ప్రజల కోసం పాటుపడే మీడియా సోదరులు తమ వంతు ప్రజలకు సేవ చేయడం ఎంతో గర్వకారణ మన్నా రు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన హామీ ప్రకారం మీడియా సోదరులకు అండగా ఉంటారని, ప్రభుత్వం తరుపు నుండి ఎటువంటి సహా య సహకారాలు కావాల్సినా అందజేసే దానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి ఒక్క మీడియా సోదరులు నీతి నిజాయి తీగా పని చేస్తూ అంకిత భావ వంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మ ధు సూదన్‌రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, స్టేట్ ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు విడిత్యా శంకర్‌నాయక్, సర్పంచ్‌లు సరస్వతి, చిన్న పరెడ్డి, సురే ష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ఎంపిటిసిలు ప్రభాకర్‌రెడ్డి, ఈశ్వ ర య్య, శ్రీనివాసులు, మహిళా కన్వీనర్ విజయలక్ష్మీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రామ్ దేశాయ్, చిదానం దరెడ్డి, కొండా మల్లికార్జున, భక్తవత్సలరెడ్డి, రామకృష్ణా, నీలారెడ్డి దుసాని, శ్రీకంఠరెడ్డి, మస్తాన్‌రెడ్డి, మండ్లిపల్లి భాస్కర్‌రెడ్డి, బిఎస్ నిజాం, కొండకమర్ల మబ్బ అశోక్ వర్ధన్‌రెడ్డి, ముస్తాఫా, మస్తాన్‌వలి, బిసి కన్వీనర్ మోహన్, గోరంట్ల కుళ్ళాయప్ప, రామకృష్ణ, నరసింహులు, తిమ్మయ్య, రాజశేఖర్ తది తర వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రెస్‌క్లబ్ పాత్రికేయులు శ్రీనివాసరెడ్డి, కాజా పీర్, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్, మల్లికార్జున, శంకర్, నక్కల శివకుమార్, లక్ష్మీపతి, శివశంకర్‌రెడ్డి, పీరా, శ్రీనివాసులు, మౌలాలిలు పాల్గొన్నారు.

ఎంపి, ఎమ్మెల్యేను పూలమాలలతో సత్కరిస్తున్న పాత్రికేయులు

మండల పాత్రికేయులు

భారత జాతి ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి మరువలేనిది

- నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త

భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్‌పటేల్‌కృషి మరువలేనిదని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడుగానే కాకుండా స్వాత ంత్ర్యం అనంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి గట్టి కృషి చేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారని, నగర మేయర్‌మహ్మద్ వసీం కొనియాడారు. జాతీయ ఐక్యతా దినోత్సవం, సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయ ంతి పురస్కరించుకుని సోమవారం మేయర్ ఛాంబర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహి త్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. భారత స్వా తంత్ర్యం కోసం ఆయన చేసిన సేవలు అమోఘమ న్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఈ నాగ మోహన్, డిప్యూటీ కమిషనర్ సావిత్ర, కార్యదర్శి సంగం శ్రీని వాసు లు, కార్పోరేటర్లు కమ ల్‌భూ షణ్, అనిల్ కుమార్‌రెడ్డి నాయకులు ఖాజా, రవి తది తరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మేయర్ తదితరులు

భవన నిర్మాణాల్లో వేగం పెరగాలి - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

గ్రామ సచివాలయాలు, ఆర్బికెలు,హెల్త్ క్లినిక్‌లు నిర్మానాల్లో వేగంపెర గాలనిజిల్లా కలెక్టర ఎస్.నాగలక్ష్మి అధికారులతో పేర్కొన్నారు. ముఖ్యంగా రైతు భరోసా కేంద్రాల నిర్మాణం ఆలస్యం కావడం రైతులకు జరిగే అన్యా యంగా భావించాల్సి ఉంటుందన్నారు. ఏజెన్సీలకు డెడ్‌లైన్ విధించి మరీ పనులు చేయించాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు నిర్మాణ పనుల ఆలస్యానికి కారణమయ్యే ఇసుక కొరత, సిమెంట్ కొరత వంటి సమస్యలను పరిష్కరిం చడంలో మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ అంశాలపై జిల్లాకలెక్టర్ నాగలక్ష్మి అసిస్టెంట్ కలెక్టర్‌ప్రశాంత్‌కుమార్‌లు వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ.. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద చేపట్టాల్సిన పనులను ఇంకా 29 సచివా లయాలు ఫైనలైజ్ చేయలేదన్నారు. వెంటనే చేపట్టాల్సిన పనులు, వాటి అంచనా వ్యయాలు తయారు చేసి పనులు మంజూరు చేయించుకో వాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆన్సెట్ సిఈఓ కేశవనాయుడు, జెడ్పి సీఈఓ భాస్క ర్‌రెడ్డి, పంచాయితీ రాజ్‌ఎస్ఈ భా గ్యరాజ్, డ్వామా పీడి వేణుగోపా ల్‌రెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు, ఐసిడి ఎస్ పిడి శ్రీదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఎహ సాస్ బాషా, మెప్మా పిడి విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ విశ్వనాథ య్య తదిత రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి - అడిషనల్ ఎస్‌పి రామ్మోహన్‌రావు

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అడిషనల్ ఎస్‌పి రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని తాడిపత్రిరూరల్ పోలీసుస్టేషన్‌లో సోమవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి అడిషనల్ ఎస్‌పి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇం దులో భాగంగా పోలీసులతో పాటు జర్నలిస్టులు, ఇతరులు స్వచ్ఛ ంధంగా దాదాపు 122 మంది రక్తదానం చేశారు. ఈ సంద ర్భంగా అడిషనల్ ఎస్‌పి మాట్లాడుతూ విధులు నిర్వహించే సంద ర్భంలో ఎంతో మంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచే య కుండా ఎంతో మంది అమరులయ్యారన్నారు. వారి త్యాగాలకు గుర్తుగా ఈ రక్తదాన శిబి రాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం అలవర్చుకోవాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణా పాయ స్థితిలో వున్న వారికి ప్రాణదానం చేసిన వారమవుతామని ఆయన తెలియచేశారు. అనంత రం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్య క్రమంలో డిఎస్‌పి విఎన్‌కె చైతన్య, రూరల్ సిఐ చిన్నపెద్దయ్య, పట్టణ సిఐ ఆనం దరా వు, పోలీసు సిబ్బంది, జర్నలిస్టులు ఆరోగ్యనాథ్, అంజి, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అడిషనల్ ఎస్‌పి రామ్మోహన్‌రావు

రక్తదానం చేస్తున్న దృశ్యం

అంకిత భావంతో విధులు నిర్వర్తించండి

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, అక్టోబర్ 31 ప్రభాతవార్త

అంకిత భావంతో విధులు నిర్వర్తించండని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సిబ్బందిని ఆద েశించారు. జిల్లా పరిషత్‌లోని జడ్పి చైర్మన్ ఛాంబర్‌లో సిబ్బం దితో చైర్మన్ గిరిజమ్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ .. ఆయా సెక్షన్ల పరిధిలోని విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచిం చారు. జడ్పి పరిధిలో సిబ్బందికి పరిపాలన పరమైన సంబంధిత విషయా ల్లో జడ్పి ఉద్యోగులు ఆలస్యం లేకుండా పనులు చేయాలని ఆదేశించారు. అంతేకా కుండా సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సిబ్బంది పనితీరును మెరుగు పరుచుకుని విధులు నిర్వర్తించి నప్పుడే ప్రజ లకు మేలు చేసే అవకాశం ఏర్పడుతుందని సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత సెక్షన్ పనితీరును జడ్పి చైర్మన్ సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో జడ్పిడిప్యూటీ సీఈఓ శ్రీనివాసులు, ఏసెక్షన్ పరిపాలనా అధికారి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులతో సమీక్ష నిర్వహిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

ఉద్యమంలా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం

- మాజీ ఎంపిపి ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి

గార్లదిన్నె, అక్టోబర్ 31 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని క ల్లూరు గ్రామంలో శింగనమల ని యోజక వర్గం తెలుగు దేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు ముంటి మ డు గు కేశవరెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపిపి ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు గ్రామంలో ఎమ్మె ల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా తెలుగు దేశం పార్టీ నాయకులు చేపట్టడం జరిగిందని గార్లదిన్నె మండలంలో ప్రతి రోజు పలు గ్రామాలలో పట్టభద్రుల ఓట్లను నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరుగుతుందని అం దులో భాగ ంగానే కల్లూరు గ్రామంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహి ంచే సహకారాన్ని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ పాండు సుధాకర్‌రెడ్డి, బాబయ్య, అంజి, శ్రీనాథ్‌నాయుడు, ఎస్వి రమణ చౌదరి తెలుగు దేశం ఆపర్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లను అభ్యర్థిస్తున్న దృశ్యం

డాబాలలో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు - ఎస్ఐ సాగర్

గార్లదిన్నె, అక్టోబర్ 31 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలోని పలు గ్రామాల పరిధిలో ఉన్నటువంటి డాబాలపై ఎస్సై సాగర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భ ంగా డాబా ఓనర్లకు పలు సూచనలు తెలియజేశా రు. ఎవరైనా డాబాలలో మద్యం సేవించడం అసా ఫ్మీక కార్యకలాపాలు లాంటివి కొనసాగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని అలాగే ప్రధాన జాతీయ రహదారి సమీపంలో ఉన్నటువంటి డాబా లలో ఎవరైనా మద్యం సేవిస్తూ పట్టుబడితే వారికి కూడా చర్యలు తప్ప వని ఎస్ఐ సాగర్ తెలియజేశారు.

ఎస్ఐ సాగర్

ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం - ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కలి ్పం చేందుకు తగు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే వై.వెంటరామిరెడ్డి పేర్కొ న్నారు. సోమ వారం ఆయన గుత్తి ఆర్టీసి బస్టాండ్‌ను పరిశీలించారు. రెండు రోజుల క్రితం పైకప్పు పెచ్చులు ఊడి ఇరువురు మహిళా ప్రయా ణీకులు గాయపడిన నేపథ్యంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీతో కలిసి ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. యుద్ధప్రాతిపాదికన పునరుద్ధరణ చర్యలు చేప ట్టాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సంస్థ అభివృద్ధికే ఆర్టీసిని ప్రభుత్వంలోకి విలీనం చేయడం జరిగింద న్నారు.. ప్రయాణీకుల సౌకర్యార్థం సర్వీసులను పెంచుతామని సౌకర్యాలు మెరుగుపరుస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ కన్వీ నర్ హుసేన్‌పీరా, కౌన్సిలర్లు రమణ, నరేష్, పోలింగ్ బూత్ కన్వీనర్ రంగస్వామి, వైకాపా నేతలు, తదితరులు పాల్గొన్నా రు. అనంతరం ఆయన మున్సిపల్ సర్వసభ్య సమావే శంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మున్సి పాలిటీ పరంగా చేప ట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ప్రజల సంక్షేమ ంకై నిధులు వ్యయం చేసేం దుకు ప్రభుత్వం వుందని ఆయన వెల్లడించారు.

ఆర్టీసి బస్టాండ్‌ను ఎమ్మెల్యే వైవిఆర్ పరిశీలిస్తున్న దృశ్యం

ఘనంగా జాతీయ సమైక్యత దినం - పుట్టపర్తిలో 5కె రన్

సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రప టానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

జెండా ఊపి 5 కె రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

పుట్టపర్తిరూరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలోని ఎస్‌పి కార్యాలయం నందు ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవంను సోమవారం ఘనంగా నిర్వహించారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నగరంలోని గణేష్ సర్కిల్‌లో జిల్లా అడిషనల్ ఎస్‌పి కె.వి.రామకృష్ణ ప్రసాద్, జాతీయ సమైక్యత దిన ప్రతిజ్ఞను చేయిం చారు. అనంరతం భారతదేశం మొట్టమొదటి హోంశాఖ మంత్రిగా పని చేసి న సర్దార్ వల్లభాయ్ పటేల్‌యొక్క జీవిత విశేషాలు గుఇరంచి తెలియ జేసి దేశ ఐక్యత కోసం ఆయన చేసిన కృషిని, ఆయన జీవిత విశేషాలను అంద రితో పంచుకున్నారు. అనంరతం 5కె రన్‌కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బసం త్‌కుమార్ జెండాఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠ శాలల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, నగర ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో విజేతలకు జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి రామకృష్ణప్రసాద్, ఇతర పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు పట్టణ ప్రజలు, వివిధ పాఠశాలల విద్యార్థ